# “మీలో ఎవరు కోటీశ్వరుడు”
# సీజన్-4, 2016

## తరచూ అడిగే ప్రశ్నలివి :

నమోదు గురించి :

ప్రశ్న : **నమోదు చేసుకునేందుకు ఎవరు అర్హులు?**

**జవాబు :** భారతదేశంలో నివసిస్తున్న భారత పౌరులెవరైనా ‘మీలో ఎవరు కోటీశ్వరుడు’ సీజన్-4 లో పాల్గొనేందుకు అర్హులు. అక్టోబరు 10, 2016 తేదీ నాటికి 18 సం.ల వయసు పూర్తి చేసుకుని వుండాలి. తెలుగును ధారాళంగా మాట్లాడగలగాలి. శారీరకంగా, మానసికంగా ఆరోగ్యవంతులై వున్నవారు మాత్రమే నమోదు చేసుకోడానికి అర్హులు. ‘మీలో ఎవరు కోటీశ్వరుడు సీజన్-4’ లో ఒకరి తరఫున మరొకరు పాల్గొనడానికి వీల్లేదు. ‘మీలో ఎవరు కోటీశ్వరుడు’ సీజన్-1, సీజన్-2, సీజన్-3 లో ఫాస్టెస్ట్ ఫింగర్ ఫస్ట్ రౌండ్‌లో పాల్గొన్న నమోదుదారులు రెండో సీజన్‌లో పాల్గొనేందుకు అనర్హులు.

ప్రశ్న : **నమోదుకు ఫోన్‌లైన్లు ఎప్పటినుంచి అందుబాటులో వుంటాయి?**

**జవాబు :** నమోదుకు ఫోన్‌లైన్లు (ఎస్ఎంఎస్ మెసేజ్ ద్వారా) అక్టోబరు 11, 2016 తేదీన రాత్రి 7 గం॥లకు మొదటి ప్రశ్న ప్రసారం కాగానే లైన్స్ ఓపెన్ అవుతాయి. నమోదు కోసం ప్రశ్నలను ప్రసారం చేసే షెడ్యూల్ ఈ క్రింది విధంగా ఉంటుంది. జనరల్

| షెడ్యూల్ | ప్రశ్న | లైన్స్ తెరచి ఉండే వివరాలు | | లైన్లు మూసివేసే వివరాలు | |
|---|---|---|---|---|---|
| | | తేదీ | సమయం | తేదీ | సమయం |
| జనరల్ | 1 | 11/10/2016 | 19:00:00 | 12/10/2016 | 18:00:00 |
| జనరల్ | 2 | 12/10/2016 | 19:00:00 | 13/10/2016 | 18:00:00 |
| జనరల్ | 3 | 13/10/2016 | 19:00:00 | 14/10/2016 | 18:00:00 |
| జనరల్ | 4 | 14/10/2016 | 19:00:00 | 15/10/2016 | 18:00:00 |
| జనరల్ | 5 | 15/10/2016 | 19:00:00 | 16/10/2016 | 18:00:00 |
| జనరల్ | 6 | 16/10/2016 | 19:00:00 | 17/10/2016 | 18:00:00 |
| జనరల్ | 7 | 17/10/2016 | 19:00:00 | 18/10/2016 | 18:00:00 |

ప్రశ్న: **నమోదు విధానం ఎన్ని రకాలుగా వుంటుంది?**

**జవాబు :** ప్రసారమైన ప్రశ్నకు సమాధానాన్ని ఎస్ఎంఎస్ ద్వారా ద్వారా మాత్రమే మీరు పోటీకి నమోదువచ్చు. ఎస్ఎంఎస్‌కు షార్ట్‌కోడ్ వగైరా వివరాలు క్రింద ఇచ్చి వున్నాయి.

| ఆపరేటర్ | జనరల్ రౌండ్ రిజిస్ట్రేషన్‌కి ఎస్ఎంఎస్ షార్ట్‌కోడ్ వివరాలు | |
|---|---|---|
| | నెంబర్ | జవాబు ఆప్షన్ |
| Mobile Operators | 57827 | A, B, C, D |

ప్రశ్న: **ఏ నంబరుకు ఏ ఫార్మాట్‌లో నేను ఎస్ఎంఎస్ (సంక్షిప్త సందేశం) చేయవచ్చు?**

**జవాబు:** ఎయిర్‌టెల్/టాటా/ఐడియా /రిలయన్స్ / వొడాఫోన్ చందాదార్లు 57827 నంబరుకు మెసేజ్ పంప వచ్చు.

ఎస్ఎంఎస్ ద్వారా నమోదు కావాలనుకున్న వారందరూ ఈ క్రింది ఫార్మాట్‌ను అనుసరించాలి.

**MEK<**స్పేస్ **>**మీ సమాధానం (**A/B/C/D**) **<**స్పేస్**>** మీ పూర్తయిన వయసు (అక్టోబరు 10, 2016 నాటికి) **<**స్పేస్**>** జెండర్ (**M/F**) టైప్ చేసి 57827కి **SMS** చేయండి.

ఉదాహరణకు మీరు మగవారై, మీ పూర్తయిన వయసు (21 సంవత్సరాల 10 నెలలైతే 21 అని టైప్ చేయాలి), మీ జవాబు **A** అయితే మీరు 57827కి పంపే సందేశం ఇలా వుంటుంది.

**MEK A 21 M**

ప్రశ్న: **ఫోన్ చేస్తే, ఎస్ఎంఎస్ చేస్తే నాకెంత ఖర్చవుతుంది?**

**జవాబు :** **ఎస్ఎంఎస్ :**

జనరల్ రౌండ్‌లో నమోదు చేయించుకునేందుకు పంపే ప్రతి సంక్షిప్త సందేశానికి చార్జీలు ఈ విధంగా వుంటాయి :

57827* నంబరుకు ఒక ఎస్ఎంఎస్ చేస్తే రూ॥5/–లు (చందాదారులు**)

తప్పు ఫార్మాట్, తప్పు సమాధానం పంపిన ఎస్ఎంఎస్ లకు కూడా ఛార్జీలు వర్తిస్తాయి.

* వర్తించే రోమింగ్ ఛార్జీలను ఆయా మొబైల్ కంపెనీలు వసూలు చేస్తాయి.
* కేవలం ఎయిర్‌టెల్/ టాటా/ఐడియా /రిలయన్స్ / వొడాఫోన్ చందాదారులకు ఎంపిక చేసిన సర్కిల్స్‌లో మాత్రమే ఈ సౌకర్యం అందుబాటులో ఉంటుంది.
* నియమ నిబంధనల కొరకు **mek.maatv.com** వెబ్‌సైట్‌ను చూడండి.
* కేవలం ఎంపిక చేసిన ఆపరేటర్స్ మరియు సర్కిల్స్‌లో మాత్రమే ఈ సౌకర్యం అందుబాటులో ఉంటుంది.
* నియమ నిబంధనల కొరకు **mek.maatv.com** వెబ్‌సైట్‌ను చూడండి.
* వర్తించే రోమింగ్ ఛార్జీలను ఆయా మొబైల్ కంపెనీలు వసూలు చేస్తాయి.

వర్తించే రేట్ల వివరాలకు మీ టెలిఫోన్ ఆపరేటర్‌ను సంప్రదించగలరు.

చెల్లని, తప్పు సమాధానంతో కూడిన ఐవిఆర్ లకు కూడా పల్స్‌రేట్ ప్రకారం ఛార్జీలు వర్తిస్తాయి.

ట్రాయ్ నిబంధనల ప్రకారంగా కాల్‌రేట్స్ ఎప్పటికప్పుడు మారుతున్నందువల్ల మీ టెలికాం సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించి ధరలను అడిగి తెలుసుకోండి.

**ప్రశ్న:** **ఒక ఎస్ఎంఎస్ కన్నా ఎక్కువ పంపవచ్చా ?**

**జవాబు :** పంపవచ్చు. ఆడిషన్‌కు నమోదు చేసుకునేందుకు ఎన్నయినా ఎస్ఎంఎస్‌లను పంపవచ్చు. ఆడిషన్ జాబితాను కుదించే సమయంలో ఎక్కువ ఎస్ఎంఎస్‌లు పంపిన వారికి ప్రాధాన్యత అంటూ ఏమీ ఉండదు. సరైన జవాబు పంపి నమోదుచేసుకున్న వారిలో చివరి ఎంపికను ర్యాండమ్‌గా నిర్ణయిస్తారు. ఒకసారి ఒక వ్యక్తి ఒక రౌండ్‌కి ఎంపికైతే ఆ వ్యక్తిని ఆ రౌండ్ ఆడిషన్‌కు తిరిగి ఎంపిక చేయరు.

**ప్రశ్న:** **నమోదు ఫలితాలను నేను ఎప్పుడు తెల్సుకుంటాను?**

**జవాబు :** ఒక ప్రశ్న అడిగి, మీరు చెల్లుబాటైన / సరైన సమాధానం పంపిన తరవాత నమోదు ప్రక్రియను ముగించిన తేదీ నుండి 5 పని దినాలలోగా (మీరు సరైన జవాబు పంపి కుదించిన జాబితాలో ఎంపికయి వున్నట్లయితే) మీకు మా నుండి ఫోన్‌కాల్ వస్తుంది.

**ప్రశ్న:** **నమోదు ఫలితం నాకెలా తెలుస్తుంది?**

**జవాబు:** మీరు ఇచ్చిన జవాబులు(చెల్లుబాటైనవి / సరైనవి), జవాబిచ్చిన విధానం సరైనదే అయితే, కుదించి జాబితాలో మీపేరు చేర్చబడివుంటే మీ నమోదు నంబరుకు మేము ఫోన్ చేస్తాము. ఫోన్‌కి మీరు వ్యక్తిగతంగా అందుబాటులో ఉండండి.

**ప్రశ్న:** **ఒకవేళ నేను 'మీలో ఎవరు కోటీశ్వరుడు' సీజన్-1, సీజన్-2, సీజన్-3 లో పాల్గొని ఉంటే సీజన్-4 లో పాల్గొనడానికి అర్హుడినా?**

**జవాబు:** ఎవరైనా ఒకసారి 'మీలో ఎవరు కోటీశ్వరుడు' సీజన్-1, సీజన్-2, సీజన్-3 లో ఫాస్టెస్ట్ ఫింగర్ రౌండ్‌లో పాల్గొని ఉంటే మళ్లీ సీజన్-4 లో పాల్గొనడానికి అనర్హులు.

ఆడిషన్ :-

**ప్రశ్న:** **ఆడిషన్ ఎప్పుడు, ఎక్కడ జరుగుతుంది?**

**జవాబు:** జనరల్ షెడ్యూల్ కోసం ముందు నిర్ణయించిన ప్రకారం ఈ దిగువ తెలిపిన నగరాలలో ఆడిషన్ జరుగుతుంది.

| S.No. | తేదీ | నగరం | ఆడిషన్ జరిగే స్థలం* |
|---|---|---|---|
| 1 | 01/10/2016 | రాజమండ్రి | |
| 2 | 03/10/2016 | నెల్లూరు | |
| 3 | 05/10/2016 | హైదరాబాద్ | అన్నపూర్ణ స్టూడియోస్, ఫస్ట్ ఫ్లోర్, రోడ్ నెం. 2, బంజారాహిల్స్ |
| 4 | 06/10/2016 | హైదరాబాద్ | అన్నపూర్ణ స్టూడియోస్, ఫస్ట్ ఫ్లోర్, రోడ్ నెం. 2, బంజారాహిల్స్ |
| 5 | 07/10/2016 | హైదరాబాద్ | అన్నపూర్ణ స్టూడియోస్, ఫస్ట్ ఫ్లోర్, రోడ్ నెం. 2, బంజారాహిల్స్ |

* పైన తెలిపిన తేదీలు తాత్కాలికమైనవి, మార్చే అవకాశం ఉందని గమనించగలరు.

**ప్రశ్న:** **ఆడిషన్‌కు నాకు నచ్చిన నగరాన్ని నేను ఎంపిక చేసుకోవచ్చా?**

**జవాబు :** లేదు. మీకు మీరుగా ఆడిషన్ ప్రదేశాన్ని ఎంచుకొనే అవకాశం లేదు. మాటీవీ నెట్‌వర్క్ లిమిటెడ్ వారు నిర్దేశించిన నగరాలలోని ఆడిషన్ సెంటర్ల వివరాలను కుదించిన జాబితాలోనివారికి తెలియ చేస్తారు. కుదించిన జాబితాలోనివారు నిరాకరిస్తే 'మీలో ఎవరు కోటీశ్వరుడు' కార్యక్రమం తదుపది దశలో పాల్గొనేందుకు మీరు అనర్హులవుతారు.

**ప్రశ్న:** **ఆడిషన్‌కు నేను హాజరుకాలేని పక్షంలో ఏం జరుగుతుంది?**

**జవాబు:** ముందుగా తెలిపిన తేదీన, సమయానికి నిర్ణీత ప్రదేశానికి ఆడిషన్‌కు హాజరు కాని పక్షంలో ఆడిషన్ కేంద్రం మూసివేయబడుతుంది మరియు మీరు 'మీలో ఎవరు కోటీశ్వరుడు- సీజన్-4' పోటీ నుంచి తొలగించబడతారు.

**ప్రశ్న:** **ఆడిషన్ వద్ద నేనేం చేయాల్సివుంటుంది?**

**జవాబు :** ప్రతి ఆడిషన్‌దారు ముందుగా నిర్ణయించిన రెండు అడిషన్ రౌండ్లలో పాల్గొనాల్సివుంటుంది. మొదటి రౌండ్‌లో ప్రతిభ తెలుసుకునేందుకు అడిగే ప్రశ్నలకు జవాబివ్వాల్సివుంటుంది. రెండవ రౌండ్ వీడియో రౌండ్. ఈ రౌండ్‌లో ఆడిషన్‌దారు వ్యక్తిగత ఇంటర్వ్యూ ఇవ్వవలసి ఉంటుంది.

**ప్రశ్న:** **ఆడిషన్ రౌండ్‌కు హాజరయ్యేందుకు అయ్యే ఖర్చులన్నింటిని నేను భరించుకోవాలా?**

**జవాబు:** అవును. ఆడిషన్‌కు హాజరయ్యేందుకు అయ్యే ప్రత్యక్ష, పరోక్ష ఖర్చులన్నింటిని (ప్రయాణం, వసతి, భోజనం మొదలైన ఖర్చులు) ఆడిషనీలే భరించుకోవాలి.

**ప్రశ్న:** **ఆడిషన్ రౌండ్ ఫలితాలు నాకెలా తెలుస్తాయి?**

**జవాబు:** ఆడిషన్ రౌండులో మీరు చూపిన ప్రతిభ ప్రకారం మీరు గనక ఎంపికయినట్లయితే తర్వాత రౌండ్ (ఫాస్టెస్ట్ ఫింగర్ ఫస్ట్)కు ఎంపికయిన విషయాన్ని మా టెలివిజన్ నెట్‌వర్క్ లిమిటెడ్ వారు వారి నిర్మాత ద్వారా మీకు తెలియబరుస్తారు.

**ప్రశ్న:** **ఆడిషన్‌కు నేను ఏయే పత్రాలను తీసుకురావాల్సి వుంటుంది?**

**జవాబు:** గుర్తింపు కార్డు, వయస్సు, చిరునామాలను ధృవీకరించే పత్రాలు (ఇవి ఇంగ్లీషులోనో లేదా తెలుగులోనో వుండాలి) వెంట తీసుకురావాలి.

1. ఆడిషనీకి ఇటీవల తీసిన 4 పాస్‌పోర్ట్ సైజు కలర్ ఫోటోలు
2. ఫోటో గుర్తింపు ధృవీకరణకు చెల్లుబాటులో ఉన్న ఈ కింది వాటిలో ఏదో ఒకటి :
    1. యుఐడి / ఆధార్ కార్డు,
    2. పాస్‌పోర్టు,
    3. ఓటర్ ఐడి,
    4. డ్రైవింగ్ లైసెన్స్
    5. పాన్‌కార్డ్ .
3. పేరు ధృవీకరణకు చెల్లుబాటులో ఉన్న ఈ కింది వాటిలో ఏదో ఒకటి :
    1. జన్మదిన ధ్రువపత్రం
    2. పాస్‌పోర్టు,
    3. ఓటర్ ఐడి,
    4. డ్రైవింగ్ లైసెన్స్,
    5. పాన్‌కార్డ్
    6. యుఐడి / ఆధార్ కార్డు
4. చిరునామా ధృవీకరణకు చెల్లుబాటులో ఉన్న ఈ కింది వాటిలో ఏదో ఒకటి :
    1. ల్యాండ్‌లైన్ ఫోన్ / కరెంటు బిల్లు,
    2. పాస్‌పోర్టు,
    3. ఓటర్ గుర్తింపు కార్డు,
    4. డ్రైవింగ్ లైసెన్స్,
    5. రేషన్ కార్డు,

6 .యుఐడి / ఆధార్ కార్డు

**సాధారణ అంశాలపై తరచూ అడిగే ప్రశ్నలు :**

**ప్రశ్న:** **ఎంపిక ఏ ఆధారంగా జరుగుతుంది?**

**జవాబు:** ముఖ్యంగా, మీ జనరల్ నాలెడ్జ్ ప్రతిభ ఆధారంగా మరియు ప్రస్తుత పరిస్థితులను మీరెలా ఆకళింపు చేసుకుంటున్నారు అనే అంశాన్ని బట్టి వివిధ దశలలో మీ ప్రతిభను తెలుసుకుంటారు. దీనికి తోడు చివరి దశలో మిమ్మల్ని ఇంటర్వ్యూ చేసి, మీ వ్యక్తిత్వం ఏమిటో తెలుసుకుని, ఆడిషన్ ద్వారా తెర ముందు మీరెలా ప్రవర్తిస్తారో కూడా అంచనా వేస్తారు.

**ప్రశ్న:** **నాకేదైనా సందేహం వస్తే ఎవర్నడగాలి?**

**జవాబు:** మీ సందేహాలను **mekresponse@maatv.com** మెయిల్ ఐడికి పంపండి.సాధ్యమైనంత త్వరలో మీ సందేహాలను మేం నివృత్తి చేసే ప్రయత్నం చేస్తాం. ప్రత్యామ్నాయంగా నియమ నిబంధనలు తెలుసుకునేందుకు **mek.maatv.com** వెబ్‌సైట్‌కి వెళ్లి పరిశీలించండి.

**ప్రశ్న:** **'మీలో ఎవరు కోటీశ్వరుడు' కార్యక్రమానికి నిర్దేశించే పూర్తి నియమనిబంధనల గురించి నేనెక్కడ తెల్సుకోవాలి?**

**జవాబు:** ఈ షో కోసం రూపొందించిన పూర్తి నియమ నిబంధనల వివరాలను **mek.maatv.com** వెబ్‌సైట్ నుండి మీరు పొందవచ్చు.

**ప్రశ్న:** **నేను ఎన్నిసార్లు పాల్గొనవచ్చు?**

**జవాబు:** నమోదు ప్రక్రియ ఒక షెడ్యూలులో ప్రతి నమోదుదారు ఒకసారి మాత్రమే ఆడిషన్‌కు ఎంపిక చేయబడతాడు. నమోదు కొరకు ఎస్ఎంఎస్‌లను / ఫోన్‌కాల్స్‌ను ఎన్నిసార్లయినా చేయవచ్చు. ఇందులో పరిమితి ఏమీ లేదు.

**ప్రశ్న:** **బహుమతి సొమ్ము ఎంత?**

**జవాబు:** హాట్‌సీట్‌లో కూర్చుని అన్ని ప్రశ్నలకూ సరైన సమాధానమిచ్చిన వ్యక్తి 1 కోటి రూపాయలు గెలుచు కుంటారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం పన్ను విధింపునకు ఈ గెలుపు మొత్తం లోబడి వుంటుంది.

**ప్రశ్న:** **"మీలో ఎవరు కోటీశ్వరుడు" సీజన్-4లో చేరేందుకు సహాయం చేస్తామని కొందరు అంటుంటారు. అది సాధ్యమా?**

**జవాబు:** నియమ నిబంధనల్లో తెలిపిన ప్రకారం నమోదు ప్రక్రియలో పాల్గొనడం ద్వారా మాత్రమే ఈ "మీలో ఎవరు కోటీశ్వరుడు" సీజన్-4 పోటీలో ఎవరైనా పాల్గొనేందుకు వీలుంటుంది. మరో మార్గంలో ఈ పోటీలో ఎవరైనా పాల్గొనడం సాధ్యం కాదు. ఈ మొత్తం వ్యవహారాన్ని ఒక స్వతంత్ర సంస్థ పర్యవేక్షిస్తుంది. నమోదు ప్రక్రియ పారదర్శకంగా వుంటుంది. ఎవరైనా మీ వద్దకు వచ్చి మిమ్మల్ని "మీలో ఎవరు కోటీశ్వరుడు" సీజన్-4 పోటీలో చేర్పిస్తామని చెబితే ఆ వ్యక్తి మిమ్మల్ని మోసం చేస్తున్నాడని గ్రహించాలి. స్థానిక పోలీసులకు ఆ వ్యక్తి గురించిన సమాచారాన్ని అందజేయండి.

**ప్రశ్న:** **టి.విలో అడిగిన ప్రశ్నలకు జవాబిచ్చిన తర్వాత నాకొక ఫోన్ కాల్ వచ్చింది. ఆ తర్వాత ఎలాంటి కాల్ రాలేదు. ఇంతకూ నేను సెలక్టయినట్లా? కాదా?**

**జవాబు :** మీరు ర్యాండమైజర్ కుదించిన జాబితాలో వున్నారన్న విషయాన్ని తెలియజేస్తూ మీకు కాల్ వచ్చినట్లుంది. అంతమాత్రాన మీరు ఎంపికయినట్లు కాదు. విజయవంతంగా తర్వాతి రౌండ్‌కు ఎంపికైన వారిని మేమే సంప్రదిస్తాం.